ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కడ్తాల్, ఏప్రిల్ 25 : మండల పరిధిలోని కడ్తాల్ 1,2,4 సెంటర్స్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులు, వారి తల్లులతో సమావేశం నిర్వహించారు. చిన్నారులతో కథలు, పాటలు, శాస్త్రీయ పరిజ్ఞానం, సంభాషణ తదితర కార్యక్రమాలు వారి తల్లుల సమక్షంలో చేయించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్ శబరి మాట్లాడుతూ.. ప్రీస్కూల్ పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేరడానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్య, జ్ఞానేశ్వరి, యాదమ్మ, మంగమ్మ ఆయాలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో బాలశంకర్

మంచాల, ఏప్రిల్ 25 : ఆరుట్ల గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులను గురువారం ఎంపీడీవో బాలశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉండటంతో వడదెబ్బ తగులకుండా కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పనిచేసే ప్రాంతాల్లో అందుబాటులో తాగునీరు ఉంచాలని, కూలీలు నీళ్లు బాగా తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 25 : సురక్ష సేవా సంఘం, శ్రీ ధనలక్ష్మి ఆప్టికల్స్ సంయుక్తంగా అబ్దుల్లాపూర్‌మెట్, మాల్ మల్లేపల్లి, హయత్‌నగర్‌కు చెందిన 25 మంది వృద్ధులకు విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించారు. క్షేమంగా వారి గ్రామాలకు గురువారం తరలించారు. కార్యక్రమంలో శ్రీ ధనలక్ష్మి ఆప్టికల్స్ ఆప్టోమెట్రిస్ట్ జి రాజేశ్‌గౌడ్, సంఘం సభ్యులు రఘువీర్, వృద్ధులు పాల్గొన్నారు.

భువనగిరికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- ఎంపీగా క్యామ మల్లేశ్ గెలుపు ఖాయమన్న నేతలు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భువనగిరిలో నిర్వహించిన రోడ్‌షోకు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు గురువారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సభకు కదిలారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

ఇబ్రహీంపట్నం : భువనగిరికి వెళ్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు



యాచారం మండలం నానక్‌నగర్ నుంచి భువనగిరికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మున్సిపాలిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోకు మండలంలోని లష్కర్‌గూడ ఎంపీటీసీ సీక సాయికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో లింగంగౌడ్, గంగని రవి, మధుగౌడ్, ఇరుగు జగన్, సుర్వి శ్రీకాంత్‌గౌడ్, రమేశ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

యాచారం : మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. మండలంలోని ముఖ్యనాయకులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భువనగిరి కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్లారు.

ఫంక్షన్ హాల్‌లో దిగాలంటూ భక్తులపై దాడి

కొత్తూరు, ఏప్రిల్ 25 : తమ ఫంక్షన్ హాల్‌లోనే స్టే చేయాలంటూ భక్తులపై దాడి చేసిన ఘటన మండల పరిధిలోని జేపీ దర్గాలో గురువారం ఉదయం జరిగింది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. హైదరాబాద్ వారాసిగూడకు చెందిన ఏనుగంటి రాజు కుటుంబ సభ్యులతో కలిసి జేపీ దర్గాకు వచ్చాడు. ఉదయం 7.30 గంటల సమయంలో ఎండీ బాబూమియా ఫంక్షన్ హాలు వద్దకు రాగానే ఏనుగంటి రాజు కారును షేక్ బురాన్, సయ్యద్ జమీన్ అడ్డగించి తమ ఫంక్షన్ హాల్‌లోనే స్టే చేయాలని ఒత్తిడి తెచ్చారు. అలాగే అకారణంగా రాజు కుటుంబ సభ్యులపై గొడవకు దిగి దాడి చేశారు. రాజు ర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి లోక్ అదాలత్

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 25 : చేవెళ్ల కోర్టులో శుక్రవారం నుంచి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల ట్రాఫిక్ సీఐ గురువార ఒక ప్రకటనలో తెలిపారు. చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి శుక్రవారం నుంచి శనివారం వరకు రెండు రోజుల పాటు చేవెళ్ల కోర్టులో లోక్ అదాలత్ కొనసాగుతుందని, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు తీసుకొని చేవెళ్ల కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నర్సరీ మొక్కలను సంరక్షించాలి

నర్సరీ మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, ఏప్రిల్ 25: వేసవిలో నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తక్కళ్లపల్లి, తక్కళ్లపల్లితండా, మేడిపల్లి గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. తక్కళ్లపల్లితండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నర్సరీకి గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రోజూ మొక్కలకు నీరందించి ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. ఎండిపోయిన మొక్క స్థానంలో మరో మొక్కలను నాటి బతికించాలన్నారు. రానున్న హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ రికార్డులను పక్కాగా అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను నిర్లక్ష్యం చేయొద్దని, చిన్నారులకు ప్రతి రోజూ పౌష్టికాహారం అందించాలని ఆయన కోరారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులను పక్కాగా అమలు చేయాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్ధంతి సందర్భంగా అన్నదానం

కడ్తాల్ , ఏప్రిల్ 25 : పట్టణంలోని పాలశీత లీకరణ కేంద్రంలో గంప లక్ష్మయ్య 9వ వర్ధంతి సందర్భంగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు, మాజీ లైన్స్ క్లబ్ గవర్నర్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ దశరథ్‌నాయక్, లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మహేందర్ రెడ్డితో కలిసి డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్, లయన్స్ క్లబ్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, నాయకులు పిపిళ్ల వెంకటేశ్, చేగూరి వెంకటేశ్, లక్ష్మణ్, తరుణ్, శ్రీకాంత్, సురేశ్, పాండు, సక్రు, శ్రీను పాల్గొన్నారు.

నాణ్యతగల విత్తనాలను అందించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటరమణ

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 25 : వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నూతన వంగడాలను కనుగొని రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ఎం.వెంకటరమణ సూచించారు. గురువారం వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బ్రీడర్ విత్తనాల ఉత్పత్తి , మినీకిట్ల సరఫరాపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందన్నారు. నూతన వంగడాల సృష్టి ,ప్రధానం గా తెలంగాణ సోన దేశవ్యాప్తంగా మంచి గు ర్తింపు తెచ్చిందని , అధిక దిగుబడి సాధించిందన్నారు. అదే స్థాయిలో మరిన్ని వంగడాలు అవసరమన్నారు. వివిధ పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి , మినీకిట్స్‌ల సరఫరా తదితర అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ పంటల్లో అధిక ఉత్పత్తి , ఉత్పాదకతలు , లాభదాయకతలు, సాధించేందుకు అవసరమైన అనేక వంగడాలను పీజేటీఎస్ఏయూ రూపొందించిందని వెంకటరమణ తెలిపారు .వాటిని రైతులకు విస్తృతంగా తీసుకెళ్లడానికి అందరు కృషిచేయాలని సూచించారు. పీజేటీఎస్ఏయూ పరిశోధనా సంచాలకులు డా. పి రఘురామి రెడ్డి, సీడ్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్ సంచాలకులు డా. పి.జగన్మోహన్ రావు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు కె.విజయ్‌కుమార్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ బ్రిటో , విత్తనాభివృద్ధి సంస్థ టీఎస్ఎస్‌డీసీ మేనేజర్ సంధ్యారాణి , తెలంగాణ రాష్ట్ర సీడ్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ కె. శంకరయ్య, వివిధ ప్రైవేట్ రంగస్థలాలు , సీడ్ మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, రాష్ట్రనలుమూలలనుంచి వ్యవసాయ అధికారులు , శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగిం చుకోవాలని శంషాబాద్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్లు సుమన్‌రా వు, శరత్‌చంద్రలు సూచించారు. గురువారం శంషాబాద్ పట్టణంలోని నక్షత్ర విల్లాస్ కాలనీలోని ప్రజలతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ అనే కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ పేరుతో వారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రజలదే కీలక పాత్ర అని.. అది కేవలం తమ ఓటుతోనే సాధ్యమని వివరించారు. వచ్చేనెల 13న జరిగే పార్లమెం ట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజల చేత ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ అనిల్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలోని నక్షత్ర విల్లాస్‌లో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ సుమన్‌రావు

మోదీ పాలనలో పెరిగిన నిరుద్యోగం

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి
- మే డే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చేవెళ్ల టౌన్: వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

మొయినాబాద్ : మోదీ పాలనలో నిరుద్యోగం పెరగిందని, కార్మికుల చట్టాలు, హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మేడే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడేను జరుపుకోబట్టి 138 సంవత్సరాలుగా జరుపుకొంటున్న కూడా కార్మికుల జీవితాల్లో వెలుగులు మాత్రం రాలేదన్నారు. దేశంలోని 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు తాకట్టుపెట్టిందని విమర్శించారు. ఎన్నికల్లో బీజేపీకి కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. మేడేను విజయవంతం చేయడానికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె శ్రీనివాస్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బోనాల ప్రభాకర్, ఏఐటీయూసీ చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎండీ మక్బుల్, మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల మంజుల, నాయకులు ఎం వెంకటయ్య, ఎం నర్సింహులు, ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలి

చేవెళ్లటౌన్ : మే డేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ తెలిపారు. 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి వాల్‌పోస్టర్‌ను

మొయినాబాద్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ఎనిమిది గంటల పనిని సాధించుకున్న రోజే మే డే అని తెలిపారు. మే డేను కార్మికులు, కర్షకులు, రైతులు అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎండీ మక్బుల్, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు వడ్ల మంజుల, గీత పనివాళ్ల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణగౌడ్, ఒగ్గ సత్యనారాయణ,, మురళి, లలిత, వెంకటమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఐ బల్‌రామ్‌నాయక్‌కు ఫిర్యాదు చేస్తున్న యువజన సంఘం సభ్యులు

ఆమనగల్లు, ఏప్రిల్ 25 : మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి విన్‌సిటీ ఫేజ్ -1లో మున్సిపాలిటీకి కేటాయించిన పది శాతం భూమిలో విలేజ్ పార్కు ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని మళ్లీ వెంచర్ నిర్వాహకులు ఆక్రమించారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని యువజన సంఘం నాయకులు గురువారం ఎస్ఐ బల్‌రామ్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. గతంలో కూడా ఈ విధంగానే చేసి ఆ స్థలంలో కంచె ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేయడతో తొలగించి మున్సిపాలిటీకి అప్పజెప్పారని వారు గుర్తు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాలయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీధర్, రమేశ్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, కిశోర్, నర్సింహ, పూల్యానాయక్, రవి, మురళిఊ, రవీందర్, దేవ్, హరి, అనిల్, మల్లేశ్, వినోద్, చిన్న, సాయి , శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి అభినందనలు

మంచాల, ఏప్రిల్ 25: తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన బకున సంజన రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించారు. ఎంపీసీలో 470 మార్కులకు 468 సాధించారు. దీంతో గురువారం గ్రామంలో విద్యార్థిని తల్లిదండ్రులు సన్మానించి అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు.

కాసాని గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలి

- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సూచించారు. గురువారం శంషాబాద్ మండలంలోని నర్కూడ, చౌదర్‌గూడ, కవ్వగూడ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే తన నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో

శంషాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తదితరులు

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని విమర్శించారు. బీసీ నాయకుడైన జ్ఞానేశ్వర్ గెలుపునకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి బీసీ నాయకుడిని పార్లమెంట్‌కు పంపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా సాగు, తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల్లోపే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు. గ్రామాల్లో గత ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉన్నాయని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిననాటి నుంచి ఒక అభివృద్ధి పని కాలేదని వివరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు రమేశ్‌యాదవ్, రాజ్‌కుమార్, గ్రామ కమిటీల అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ కాటి మురళి, నాయకులు ఎస్ శ్రీనివాస్, ముఖి త్‌బాయ్, పర్వాతం వెంకటయ్య, ఎర్ర సిద్దులు, లింగం శ్రీశైలం, చంద్రశేఖర్ గౌడ్, వినోద్, కుమార్ గౌడ్, ఆశోక్‌ముదిరాజ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భర్త మందలిండంతో వెళ్లిపోయిన భార్య

ఆదిబట్ల, ఏప్రిల్ 25 : పని కోసం వెళ్లి ప్రతి రోజూ ఇంటికి ఆలస్యంగా వస్తున్న భార్యను భర్త మందలించడంతో ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య వివరాల ప్రకారం.. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ శ్రీరాంనగర్ కాలనీకి చెందిన ఇస్లావత్ హథీరాయ్, రాజేశ్వరి తమ పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. రాజేశ్వరి ఇండ్లల్లో పని మనిషిగా చేసేది. ప్రతి రోజూ ఉదయం వెళ్లి రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చేది. నెల రోజులుగా ఇంటికి ఆలస్యంగా వస్తుండటంతో భర్త హథీరాయ్ భార్య రాజేశ్వరిని మందలించాడు. ఈనెల 21న ఉదయం ఇంటి నుంచి వెళ్లి రెండు రోజుల తర్వాత ఆమె ఇంటికి వచ్చింది. దీంతో భార్యా భర్తల మధ్య గొడవ జరుగడంతో పిల్లలను ఇంట్లోనే వదిలిపెట్టి బయటకు వెళ్లింది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన గురువారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ న రేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని పెద్దషాపూర్ గ్రామానికి చెందిన వడ్డెమోని చెన్నయ్య(58) గత కొంతకాలం నుంచి మానసికంగా బాధపడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు 23న రాత్రి సమయంలో బయటికివెళ్లకుం డా గేట్‌కు తాళం వేశారు. అయినా అతను రాత్రి 9 .30 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు స్థానికంగా గాలించినా ఆచూకీ లభించలేదు. గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.